

https://epaper.agranetha.com

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 125 పేజీలు : 4 వెల: రూ : 2 శుక్రవారం, 12 జులై 2024

# వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి స్పెషల్ ఫోకస్.





అగ్రనేత న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారి జిల్లాల పర్యటన మొదలు పెట్టారు. అందులో భాగంగా మొదటిసారి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే ఇవాళ వరంగల్ కు రానున్న సీఎం రేవంత్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధితోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్నత సా-థయి సమీక్ష జరపనున్నారు. సీఎం పర్యటనకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ఏర్పాటు చేశారు. వరంగల్ స్మార్ట్ సిటీ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ చేశారు. హైబదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో మధ్యాహ్నం 1.30 నిమిషాలకు సంగెం మండలంలోని కాకతీయ మేఘా టెక్స్టైల్ పార్క్కు చేరుకుంటారు. టెక్స్టైల్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం రోడ్డు మార్గంలో వరంగల్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటకు 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తారు. అక్కడి నుండి మధ్యాహ్నం 2.45 గంటలకు హనుమకొండ కలెక్టరేట్‌కు చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటల వరకు వరంగల్ అభివృద్ధిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి సమీక్ష ఎజెండాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కుడా మాస్టర్ ప్లాన్, ఔటర్ రింగ్ రోడ్డు, ఎంజీఎం ఆస్పత్రి ప్రక్షాళన, మామునూరు ఎయిర్ పోర్ట్, రోడ్ల విస్తరణ, మోడల్ బస్టాండ్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష జరుపుతారు. ఈ నేపథ్యంలోనే ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇప్పటికే పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారు. సమీక్ష అనంతరం సాయంత్రం 5.40 గంటలకు హంటర్ రోడ్‌లోని మెడికవర్ సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిని ప్రారంభిస్తారు. ఆ తర్వాత తిరిగి హైదరాబాద్ కు వెళ్తారు.సీఎం తొలిసారి వరంగల్ అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమీక్ష జరుపుతున్న నేపథ్యంలో వరంగల్ అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు భారీ ఎత్తున హోర్డింగ్స్, ఫ్లెక్సీలతో వరంగల్ నగరమంతా నింపేశారు. మరోవైపు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు..


# తెలంగాణలో ఐదురోజులు భారీ వర్షాలు..!



## ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

అగ్రనేత న్యూస్ : తెలంగాణలో రాగల ఐదురోజులు పాటు మో-స్తరు నుంచి భారీ వానలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఉత్తర తెలంగాణలోని పలుచోట్ల భారీ వర్షాలు పడుతాయని.. మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ప్రకటించింది.

# తెలంగాణ ఆర్టీసీ వినూత్న నిర్ణయం.




అగ్రనేత న్యూస్ : ప్రస్తుతం టెక్నాలజీ అన్ని రంగాల్లో విస్తరిస్తోంది. ముఖ్యంగా మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం అని విభాగాల్లో అనివార్యంగా మారింది. ఇక తాజాగా తెలంగాణ ఆర్టీసీ సైతం టెక్నాలజీ వినియోగాన్ని పెంచుతోంది. ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. డేటా సైన్స్‌ను ఉపయోగించుకుని ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా పటిష్టం చెయొచ్చని డేటా సైన్స్, మెషిన్ లర్నింగ్ ప్రముఖ నిపుణులు శరత్ కాటిపల్లి చెబుతున్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలను అందించడంతో పాటు టీజీఎస్‌ఆర్టీసీ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు డేటా విశ్లేషణ దివ్య ఔషధంలాగా పనిచేస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. గురువారం హైదరాబాద్ బస్ భవన్‌లో లీడర్ షిప్ టాక్స్ లో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 'ప్రజా రవాణా వ్యవస్థలో డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ వినియోగం' అనే అంశంపై శరత్ కాటిపల్లి ప్రసగించారు. ప్రతి రోజు సగటున 55 లక్షల మందిని తమ బస్సుల్లో టీజీఎస్‌ఆర్టీసీ గమ్యస్థానాలకు చేర్చడం గొప్ప విషయమని ఆయన అన్నారు. వారి ప్రయాణ డేటాకు అనుగుణంగా రియల్ టైంలో మెరుగైన రవాణా సేవలను అందించవచ్చని చెప్పారు. మెసేజ్, మెసెంజర్, మెకానిక్స్, మెషినరీ అనే 4ఎం కాన్సెప్ట్‌తో సంస్థను ఉన్నతస్థాయికి ఎలా తీసుకువెళ్లోచ్చో వివరించారు. సాంకేతికతలో వస్తోన్న మార్పులను అందిపుచ్చుకుంటూ ప్రయాణికులకు సంతృప్తికర సేవలను అందించే తీరును తన అనుభవంతో ఉదాహరించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. తెలంగాణకు చెందిన శరత్ కాటిపల్లి.. కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీని అమెరికాలో చేశారు. అలాగే, ప్రముఖ స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీలో డేటా సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ కోర్సును అభ్యసించారు. అనంతరం మల్టీ నేషనల్ సంస్థలైన లెక్స్ మార్క్, జీఏపీ ఐఎన్సీ, ఐబీఎం గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్, హెచ్ఎస్బీసీ, అమెజాన్ లాంటి సంస్థల్లో డేటా సైంటిస్ట్ గా విధులు నిర్వర్తించారు.జేపీ మోర్గాన్ కార్పొరేట్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ సంస్థకు చీఫ్ డేటా ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సంస్థ లూషియా ఏఐకి అడ్వైజర్ గా కొనసాగుతున్నారు. డేటా సైన్స్‌ను వినియోగించుకుని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు టీజీఎస్‌ఆర్టీసీ కసరత్తు చేస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలకు జీవనాడిలాగా డేటా సైన్స్ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతమైన సేవలందించేందుకు డేటా విశ్లేషణను వినియోగించుకుంటున్నామని చెప్పారు.

# ఈనెల 23న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## కేంద్ర బడ్జెట్‌పై ప్రధాని మోదీ సమీక్ష



అగ్రనేత న్యూస్: కేంద్ర బడ్జెట్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశంలోని ప్రముఖ ఆర్థికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో మోదీ భేటీ అయ్యారు. సమావేశానికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సైతం హాజరయ్యారు. ఈ నెల 23న కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ సాధారణ బడ్జెట్‌లో పరిశ్రమలతో పాటు మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలపై భారీ ఆశలు పెట్టుకున్నారు. పెట్టుబడులను రాబట్టేందుకు కేంద్రం ఆర్థిక సంస్కరణలను వేగవంతం చేయాలని భావిస్తోంది. గత పార్లమెంట్ సమావేశాల సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మోదీ 3.%ూ% ప్రభుత్వం సంస్కరణలను వేగవంతం చేయనుందని చెప్పారు. పెట్టుబడులు రాబట్టడం ద్వారా వృద్ధిరేటు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం వ్యూహం సిద్ధం చేస్తోంది. అయితే, ఏ రంగంలో ఏ స్థాయిలో సంస్కరణలు అవ-

అవసరమని

సం-మో ఆయా రంగాల నిపుణుల నుంచి అభి్ర-పాయాలను సేకరించాలని ప్రధాని మోదీ నిర్ణయించారు. 2047 నాటికి మోదీ సర్కార్ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణ బడ్జెట్ ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశానికి ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఇందుకోసం ప్రత్యేకంగా మౌలిక సదుపాయాల రంగంలో ప్రత్యేక కృషి

భావించారు.

ఆర్థికవేత్తలతో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు సైతం పేద, మధ్య దిగువ మధ్యతరగతి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదాయపు పన్ను, గృహ రుణాల విషయంలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలకు ఊరట కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. పేదల కోసం కొత్త పథకాన్ని ప్రారంభించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది.

# డీఎస్సీ అభ్యర్థులకు అలెర్ట్.. హాల్ టికెట్లు విడుదల..!

డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను తెలంగాణ విద్యాశాఖ గురువారం రాత్రి విడుదల చేసింది. వైబ్‌సైట్‌లో హాల్ టికెట్లను విడుదల చేసింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. %ఎష్ట్రశీశ్రీవసబ్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విధితమే. ఈ మేరకు విద్యాశాఖ మార్చి 4 నుంచి జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. తాజాగా వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లను విడుదల చేసింది. ఈ నెల 18 నుంచి సీబీటీ బేస్డ్ టెస్ట్ నిర్వహించనుంది. సీబీఆర్‌టీ విధానంలో రోజుకు రెండు షిఫ్ట్‌లలో డీఎస్సీ పరీక్షలు జరుగనున్నాయి. పరీక్ష కోసం 2,79,966 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తు వచ్చాయి. 11,062 ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ ఇదే.

18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష జరుగుతుంది.

18న సెకండ్ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ టెస్ట్ ఉంటుంది.

19న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్షను ప్రభుత్వం నిర్వహించనున్నది.

20న ఎస్‌జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగుతాయి.

22 స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పరీక్ష ఉంటుంది.

23న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష నిర్వహిస్తారు.

24న స్కూల్ అసిస్టెంట్- బయలాజికల్ సైన్స్ పరీక్ష జరుగుతుంది.

26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష ఉంటుంది.




30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష జరుగుతుంది.

# రూ. 250000 లక్షల ఎల్ వో సి పత్రాన్ని అందజేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, జూలై 11 ( అగ్రనేత ):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిల్కానగర్ ప్రాంతానికి సంబంధించిన ఏ .లలిత అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ.2,50,000 లక్షలు మంజూరు చేయించి, గురువారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు.



పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి బాలరాజ్ ,ఆగం రెడ్డి ప్రేమ్ గౌడ్ పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్ ను కోరిన రజితపరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, జూలై 11( అగ్రనేత ): ఉప్పల్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను కేటాయించాలని కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి లు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కోరారు. గురువారం రజితపరమేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్ ను కలిసి నిధుల కేటాయింపుకు సంబంధించిన పనులను తెలియ చేస్తూ వినతిపత్రం అందచేశా-రు.డివిజన్ లోని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర పనులకు అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ నిధులను కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తామ




# ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






ఏ ఎస్ రావు నగర్, జూలై 11( అగ్రనేత ): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ లో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలకు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజ-రయ్యారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం జూలై 11 న నిర్వహించబడే వార్షిక కార్యక్రమం, ఇది ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 1989 లో యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం యొక్క పాలక మండలిచే స్థాపించబడిందని, జూలై 11, 1987న ఐదు బిలియన్ల ప్రజలకు ప్రపంచ జనాభా చేరిన సుమారు తేదీ అయిన ఫైవ్ బిలియన్ డేలో ప్రజల ఆసక్తి నుండి ప్రేరణ పొందిందని తెలిపారు ప్రపంచ జనాభా దినోత్సవం కుటుంబ నియంత్రణ యొక్క ప్రాముఖ్యత, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం మరియు వంటి వివిధ జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడం



లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్, డి ఎం హెచ్ ఓ రఘునాథ్ స్వామి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి





**-మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**

**మల్లాపూర్, జూలై 11( అగ్రనేత ):** మల్లాపూర్ డివిజన్ లో నెలకొన్న విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మల్లాపూర్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కప్పర సాయికిరణ్ గౌడ్ వివిధ బస్తీలలో పర్యటించారు. మల్లాపూర్ లోని వివిధ బస్తీల ప్రజలు విద్యుత్ శాఖ సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. లో వోల్టే సమస్య, జీరో విద్యుత్ బిల్లుల గురించి ప్రజలు అధికారులకు తెలుపగా వారు ప్రజలకు సానుకూలంగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కప్పరా సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని



సూచించారు. విద్యుత్ సమస్యలపై పర్య ప్రజలు ఫిర్యాదు చేసే వెంటనే స్పందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ.బ్రహ్మం, %ూణ% ఏ డి ఈ దశరథ్, ఏ. ఈ.ఇంచార్జ్ సాయి ప్రియ తో పాటు మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

# రవీంద్ర నగర్, బృందావన నగర్ కాలనీల సమస్యలు పరిష్కరిస్తా: కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



హబ్సిగూడ, జూలై 11( అగ్రనేత ): హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురువారం డివిజన్ లోని రవీంద్రనగర్ కాలనీ వీరారాజిరెడ్డి పార్క్ సందర్శించారు. అసంపూర్తిగా ఉన్న పార్కు అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పార్క్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వీధి నెం -8లోని బృందావన్ కాలనీలో పర్యటించారు. వర్షపు నీరు, నీరు నిలిచిపోవడం, కొత్త రోడ్లు, కమ్యూనిటీ హాల్, సిసి కెమెరాలు, పార్క్ సమస్యలపై స్థానికులు కార్పొరేటర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ రవీంద్ర నగర్, బృందావన్ నగర్ కాలనీవాసుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి



డి.జి.ఎమ్ రజనీకాంత్, ఎ.ఈ. సాయికిరణ్,అన్నం రాఘవరెడ్డి,



సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు





ఉప్పల్, జూలై 11( అగ్రనేత ): సీజనల్ వ్యాధుల నిర్మూలన చేయడంలో భాగంగా జిహెచ్ఎంసి ఉప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్




ఉప్పల్ విద్యార్థిని విద్యార్థులకు గురువారం డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగం, శానిటేషన్ విభాగం సిబ్బందిచే విద్యార్థినీ విద్యార్థులకు దోమలు అభివృద్ధి చెందుటకు అనుకూల పరిస్థితులు వాటి అభివృద్ధి నిరోధించుటకు కావలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల వలన వచ్చే వ్యాధులు దోమకాటు భారీ నుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యల విషయమై విద్యార్థులకు వివరించారు. అవగాహన కల్పించుటకు బ్యానర్లు, ఫ్లెక్సీలు సంబంధిత అవగాహన వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఇంటి పరిసరాలలో వర్షపు నీరు లేదా ఇతర మీరు నిలవకుండా టైర్లు పగిలిన కుండలు పగిలిన బకెట్లు కొబ్బరి చిప్పలు లాంటి వాటిలో వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని, రెండు మూడు రోజులకు ఒకసారి నీటిని తొలగించవలసిందిగా ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని సూచించారు. దోమతెరలు, కిటికీలకు డోర్లకు మెష్ ఏర్పాటు తీసుకొని దోమల బారిన పడకుండా తద్వారా మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతక విష జ్వరాల బారిన పడకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం డి. ఈ. చందన, ఎస్. డబ్ల్యూ. ఎంటమాలజీ విభాగం నరేష్ రెడ్డి , శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎంతమాలజీ ఈఎఫ్ఏలు సానిటరీ జవాన్లు ఎస్ ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

# ‘టీజీపీఎస్సీ గ్రూప్ 2, 3 పరీక్షల వాయిదా అవాస్తవం.. ఆ వార్తలు నమ్మకండి’ టీజీపీఎస్సీ స్పష్టం

హైదరాబాద్, జులై 11: తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-2, 3 పరీక్షలను వాయిదా వేసినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. పరీక్షలను రీషెడ్యూలు చేసినట్లు వివిధ సోషల్‌మీడియా ప్లాట్ ఫాంలలో వస్తున్న వార్తలలో ఏ మాత్రం నిజం లేదని క్లారిటీ ఇచ్చింది. ఈ రెండు సర్వీసుల పరీక్షలను కమిషన్ వాయిదా వేసినట్లు గత కొన్ని రోజులుగా వివిధ వాట్సప్ గ్రూపుల్లో వెబ్‌నోట్ ఒకటి సర్క్యులేట్ అవుతోంది. గ్రూప్-2 పరీక్షలు నవంబర్ 17, 18న, గ్రూప్-3 పరీక్షలు నవంబర్ 24, 25వ తేదీకి మారాయనేది సదరు నకిలీ వార్తల సారాశం. వీటిని టీజీపీఎస్సీ పేరిట కొందరి నకిలీ వెబ్‌నోట్




సృష్టించి పలు వాట్సప్ గ్రూపుల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. కమిషన్ ఇలాంటి నిర్ణయం ఏదీ తీసుకోలేదు. ఈ నకిలీ సమాచారాన్ని ఎవరూ నమ్మవద్దని’ కమిషన్ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారంగానే పరీక్షలు జరుగుతాయని తెలిపింది. ఇప్పటికే జిల్లాల వారీగా పరీక్ష కేంద్రాలను గుర్తించగా.. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాగా గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసి, పోస్టుల సంఖ్య పెంచాలని గతకొద్ది రోజులుగా నిరుద్యోగులు నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇటీవల నిరుద్యోగులు టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి యత్నించగా.. పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు కూడా. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రూప్-2 పోస్టులను 2 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ మేరకు పోస్టుల సంఖ్య పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కానీ అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కి, తమకు అన్యాయం చేస్తుందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేడు హబ్సిగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం : విద్యుత్ శాఖ ఏఏ ఈ ఎన్. రాంరెడ్డి

హబ్సిగూడ, జూలై 11( అగ్రనేత ): హబ్సిగూడ సెక్షన్ పరిధిలో ఈనెల 12వ తేదీ శుక్రవారం శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా 11 కెవి ఐఎస్ఐ ఫీడర్, స్ట్రీట్ నెంబర్- 8 సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏ.ఏ.ఈ,ఎన్. రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జే ఎస్ ఎన్ కాలనీ, జి జి కాలనీ, వివేకానంద నగర్, రవీంద్ర నగర్ రోడ్ నెంబర్ 6 నుండి 27 వరకు ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని



ఏ. ఏ. ఈ, ఎన్. రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి కి నిధులు మంజూరు చేయండి: రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు జోనల్ కమిషనర్ కు వినతి







ఉప్పల్, జూలై 11( అగ్రనేత ): రామంతపూర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. రామంతపూర్ డివిజన్ పరిధిలో నీ ఇందిరా నగర్ నుంచి నేతాజీ నగర్ వెళ్లే డ్రైన్ పనులకు, ఇందిరానగర్ శేఖర్ బస్తి నుంచి గంగమ్మ ఆలయం వరకు కొత్త రోడ్డు నిర్మాణం, శాంతి నగర్ నుండి శ్రీనగర్ చౌరస్తా వరకు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస పురం లో బాక్స్ డ్రైన్ కోసం, డివిజన్ పరిధిలో ఉన్న రెండు హిందూ స్మశాన వాటికల అభివృద్ధి కూడా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తెలిపారు. ముఖ్యంగా స్మశాన వాటికల్లో సౌకర్యాల కొరతతో చాలామంది స్థానికులు తమ బంధువుల అంత్యక్రియలకు దూరంగా ఉన్నా అంబర్పేట్ స్మశాన వాటికలో నిర్వహిస్తు ఇబ్బందులకు గురవుతున్నారని కార్పొరేటర్ వినతి పత్రంలో పేర్కొన్నారు. కమిషనర్ అభివృద్ధి పనుల నిర్వహణ కు నిధులు మంజూరుకు సానుకూలంగా స్పందించాలని కార్పొరేటర్ తెలిపారు.

# అయ్యప్పస్వామి గుడి నిర్మాణం కోసం భిక్షాటన



గూడూరు,జులై11(అగ్రనేత): గూడూరు పట్టణంలోని కాశీ లే అవుట్ నందు నిర్మిస్తున్న అయ్యప్పస్వామి గుడి కోసం అయ్యప్పస్వామి సేవ సమితి ఆధ్వర్యంలో భిక్షాటన నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్పస్వామి సేవ సమితి సభ్యులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి గుడి నిర్మాణం, స్వామివారి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠ లో భక్తులు భాగస్వామ్యం చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వామి సేవ సమితి సభ్యులు అయ్యప్పస్వామి భక్తులు భారీగా పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న బోయిన వేణు



అగ్రనేత కూసుమంచి: బాధ్యతల స్వీకరణలోపాల్గొన్న బోయిన వేణు. పాలేరు ప్రతినిధి/నేలకొండపల్లి (న్యూస్ తెలంగాణ) జులై 11 గురువారం. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావు పదవి బాధ్యతలు కార్యక్రమం హైదరాబాదులోని అవేర్ సొసైటీ నందుహైదరబాద్ గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ బోయిన వేణుఇరగదిడ్ల వెంకన్న జట్టి పెట్టి సురేష్ రాపాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంతి హైస్కూల్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే "పరిచయ్" కార్యక్రమం





ఆర్మూర్ జూలై 11, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని కాంతి హైస్కూల్ లో గురువారం రోజున ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం "పరిచయ్" ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా స్వాగతం పలికారు. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా పాఠశాల పై నమ్మకంతో వందల సంఖ్యలో అడ్మిషన్స్ తీసుకున్న తల్లిదండ్రులు మరియు విద్యార్థులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ నమ్మకం నిలబెట్టుకునే లాగా శ్రమిస్తామని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దారి వేస్తామని హామీ ఇచ్చారు. 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా ఐఐటి క్లాసెస్, కంప్యూటర్ కోడింగ్ మరియు రోబోటిక్స్ క్లాసెస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన.

## మనాల మోహన్ రెడ్డి కు అభినందనలు తెలిపిన. ఎంపీ సురేష్ షేట్కార్.



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 11 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :హైదరాబాద్ లోని సహకార కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర సహకార యునియన్ కార్పొరేషన్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# టీజీఐఐసి కార్పొరేషన్ చేర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డి



**శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి.**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 11 అగ్రనేత న్యూస్ రిపోర్టర్:హైదరాబాద్ లో టీజీఐఐసి కార్యాలయంలో గురువారం టీజీఐఐసి కార్పొరేషన్ చేర్మెన్ పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని టీజీఐఐసి కార్పొరేషన్ చేర్మెన్ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న నిర్మల జగ్గారెడ్డి వారికి శాలువాతో సన్మానించి పుష్ప గుచం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుదిల్ల శ్రీధర్ బాబు భారీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు. జెట్టి కుసుమ కుమార్.జయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఉప్పల్ పి హెచ్ సి సూపర్వైజర్ భోగ ప్రకాష్





ఉప్పల్, జూలై 11 (అగ్రనేత ): ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా గురువారం ఇసిఐయల్ లోని స్వాగత్ గ్రాండ్ హోటల్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్న బొగ ప్రకాష్ కి ఉత్తమ ఉద్యోగిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ఉద్యోగిగా గౌరవ పురస్కారం అందుకున్న బోగ ప్రకాష్ కు ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌందర్య లతా, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు .

# ఆర్మూర్ డివిజన్ యుఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక




**-ముఖ్య అతిథిగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి**

ఆర్మూర్ జులై 11, అగ్రనేత ప్రతినిధి లిక్కి.శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని ఆర్మూర్ డివిజన్ యుఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి హాజరు కావడం జరిగింది. అనంతరం యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ హాజరయ్యారు ఆర్మూరు యుఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ స్థానిక సివిఆర్ జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశంలో 13 మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. జవహర్ సింగ్. సిద్ధాల నాగరాజుని ఎన్నుకోవడం జరిగిందన్నారు ఆఫీస్ బేయార్ గా 5 గురిని ఎన్నుకున్నామన్నారు ఈ నూతన కమిటీ ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో నెలకొన్న ప్రభుత్వ విద్యారంగ సంస్థలపై నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వంపై పోరాడుతుందని అన్నారు ఆర్మూర్ లో ఎస్టి గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని లేదా ప్రత్యేకమైన పోరాటాలు యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిర్వహిస్తుందని ఇప్పటికే నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు గాని యూనిఫామ్స్ అందలేదన్నారు బుక్స్ అందకుండా విద్యార్థులు ఎలా చదువుకునేది అని తక్షణమే ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందేలా చూడాలన్నారు ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యన భోజనాన్ని అమలుపరచాలని అలాగే ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనియెడల యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చవిచూడక తప్పదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ఆర్మూర్ డివిజన్ యుఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు సిద్దాల నాగరాజు ఎం. జవహర్ సింగ్ ఉపాధ్యక్షులుగా అభిషేక్, అరవింద్, సహాయ కార్యదర్శిలుగా విగ్నేష్ నాయక్, సుశీల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిరసన.

ఆర్మూర్ జులై 11, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :సిద్దిపేట్ జిల్లా కోర్ట్ న్యాయవాది రవికుమార్ పై జరిగిన దాడిని ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు. న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి అరుణ్ కోశాధికారి తుమ్మ సుకేష్ సీనియర్ న్యాయవాదులు తాజుద్దీన్, కృష్ణం రాజు, జగదీష్, శ్రీధర్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు



ఖమ్మం అగ్రనేత: హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రాఘురాం రెడ్డి, డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్ భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్ గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో అట్టహాసంగా అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు..మంత్రులు తుమ్మల, పొంగులేటి కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాయల నాగేశ్వరరావు కి వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు...ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో గిడ్డంగుల కార్యాలయం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ. కార్పొరేషన్ పదవిని కూడా అందరికీ ఉపయోగపడేలా చేస్తానని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల, పొంగులేటి,ఇచ్చినటువంటి అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తమ శాఖ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.

# యాదవ నగర్ సిద్ధి వినాయక ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారి మకర తోరణానికి ఎమ్మెల్యే విరాళం



అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి:యాదవ నగర్ సిద్ధి వినాయక ఆలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మర్రి మమత గురువారం కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన మహాలక్ష్మి అమ్మవారికి మకర తోరణానికి 75 వేల రూపాయల ను విరాళంగా ఆలయ ప్రతినిధులకు అందజేశారు. అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ సైతం అమ్మవారి మకర తోరణానికి 11 వేల 116 రూపాయలను విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మేకల రాము యాదవ్ జెఎసి వెంకన్న శ్రీరాములు యాదవ్ బైరు అనిల్, కిట్టు, నర్సింగ్ రావు, లక్ష్మణ్ యాదవ్, అనిత, శైలజ, వరలక్ష్మి, లీల తదితరులు పాల్గొన్నారు

# మంత్రులు దామోదర్, వెంకట్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏజిపి బృందం

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి: జహీరాబాద్ ఇటీవల పట్టణ న్యాయస్థానంలో ప్రభుత్వ న్యాయవాది (ఏజిపి)గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను గురువారం హైదరాబాద్ తమ నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం నాథనియల్ మాట్లాడుతూ నన్ను ఏజిపిగా నియమించడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలకు, పార్లమెంట్ నియోజక వర్గ సీనియర్ నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి, సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, న్యాయవాదులు గోపాల క్రిష్ణ, బీజేపీ నాయకులు గోపాల్ ముదిరాజ్, సీనియర్ బీజేపీ నాయకులు రాఘవేందర్ నాయక్, శశికాంత్



మడపతి, మల్లేశ్, సురేష్ సిరిగిరి, కల్లపల్లి రవికుమార్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ తన్వీర్ కు రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్ ఇవ్వాలి : కాంగ్రెస్ నాయకులు జలీల్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి: జహీరాబాద్ స్వర్గీయ మాజీ మంత్రి మొహమ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ కు రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి ముస్లిం మైనారిటీలకు న్యాయం చేయాలని కోహిర్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు జలీల్ అన్నారు, ఈ సందర్భంగా మాజీ ఆత్మ కమిటీ మేంబర్ జలీల్ మాట్లాడుతూ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయం కోసం ఎంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం కోసం కృషి చేశారని, మూడు రోజుల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో 34 మంది కార్పోరేషన్ చైర్మన్ల నియామకం చేపడుతు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మరికొన్ని రోజుల్లో రెండవ విడత రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్ పదవులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నందున జహీరాబాద్ ప్రాంతానికి చెందిన మాజీ రాష్ట్ర ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ కి రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టి న్యాయం చేయాలని కోహిర్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ జలీల్ విజ్ఞప్తి చేశారు.



# ఉప్పల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 14 మంది



ఉప్పల్, జూలై 11 ( అగ్రనేత): ఉప్పల్ చౌరస్తాలో డ్రంక్ అండ్





డ్రైవ్ ఉప్పల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఉప్పల్ చౌరస్తాలో నిర్వహించారు. మోతాదుకు మించి పట్టుబడ్డ 14 మంది పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మద్యం సేవించి వాళ్ళని నడిపిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పు అని హెచ్చరించారు. మద్యం తాగి పట్టుపడ్డ వారిని కోర్టులో ఆధారపరు-స్తామని వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికిని మద్యం తాగిన నడుపుతున్నారని ఆమె పేర్కొన్నారు. మద్యం సేవించి పట్టుబడ్డ వారిని రేపు కోర్టులో హాజరు పరుస్తామని వారి వాహనాలు సీజ్ చేశామని వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో సిఐ సూర్య నాయక్, ఎస్సై ఉదయ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట : విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని రామన్నపేట మండల స్వేరో సర్కిల్



అధ్యక్షుడు ఎర్ర నరేష్ స్వేరో అన్నారు. గురువారం రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి స్వేరో, ప్రదానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న

**వెహికల్స్ చెకింగ్ నందు జాగిలాల సేవలు.**

**జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్**



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 11 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: జిల్లాలో గంజాయి, నార్కోటిక్ డ్రగ్, ఓపియం, ఆల్ఫాజోలం వంటి మాదక ద్రవ్యాల మూలాలు లేకుండా చేయడానికి, జిల్లా నుండి అక్రమ రవాణా జరగకుండా జిల్లా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో వెహికిల్ చెక్కింగ్స్, స్పెషల్ డ్రైవ్స్ చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ రోజు తేది: 11.07.2024, మునిపల్లి టోల్ ప్లాజా వద్ద నిర్వహిస్తున్న వెహికిల్స్ చెక్కింగ్ నందు మాదక ద్రవ్యాల ఉనికిని కనుగొనడానికి స్నిఫర్, నార్కోటిక్, ఎక్స్ప్లోసివ్స్ ను నివృత్తి చేయగల సామర్థ్యమున్న జాగిలాల సేవలను వినియోగించడం జరుగుతుంది



అన్నారు. జిల్లాలో గంజాయి పండించినా, అక్రమ రవాణ చేసినా చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పై చర్యలకు పాల్పడిన వ్యక్తుల వివరాలను %ూ-చీూదీ% నెంబర్: 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి




**అరకొర వసతులతో అత్తెసరు సదువులు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు**

**ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో కళాశాలలో సర్వే**

**రామన్నపేట అగ్రనేత**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటి ఆద్వర్యంలో కళాశాలలో సమస్యలపై సర్వే నిర్వహించి విద్యార్థులను అడిగి తెలుసుకుని అనంతరం మాట్లాడుతూ కళాశాలలో మరుగుదొడ్లు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల మూలంగా ఇరుకిరుకు గదులల్లో పాఠాలు వినాల్సివస్తుంది. సైన్స్ విద్యార్థులకు సరిపడు ల్యాబులు,పరికరాలు లేక ప్రాక్టికల్స్ చేయలేక పోతున్నారు. కళాశాలకు ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉండి గేటు లేకపోవడంతో ఆకతాయిలకు,పంచాయతీలకు అడ్డాగా మారి విద్యార్థులకు రక్షణ లేకుండా పోతూందని అన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్న అద్యాపక,అద్యాపకేతర పోస్టులనూ భర్తి చేయాలని సమస్యలు పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో పోరాటం ఉదృతం చేసా-మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,మండల నాయకులు కంబాలపల్లి సాయి కుమార్,గట్టు మల్లికార్జున్,మమత,కృష్ణవేణి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ కల్పించాలి



రామన్నపేట అగ్రనేత : న్యాయ వాదుల పై దాడి కి నిరసనగా విధులను బహిష్కరించిన రామన్నపేట బార్ అసోసియేషన్‌లి న్యాయవాదుల రక్షణకు అనుకూలంగా కేంద్రం ప్రత్యేక చట్టం ను రూపొందించాలి. పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు . విది నిర్వహణ లో బాగంగా సిద్దిపేట న్యాయవాది రవి కుమార్ అనే న్యాయవాది పై సిద్దిపేట పోలిస్ స్టేషన్ కి చెందిన ఏ .ఎస్.ఐ అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయరిచారు . ఈ విషయం ను ఖండిస్తూ న్యాయవాదుల రక్షణ గా కేంద్రం ప్రత్యేక చట్టం ను రూపొందించాలి అని కోరుతూ , న్యాయవాది రవి కుమార్ పై చేసిన దాడిని ఖండిస్తూ రామన్నపేట కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. దాడి నీ ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. న్యాయ వాదుల పై రోజూ రోజు కు పెరుగుతున్న దాడులకు రక్షణ గా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తేవాలని ,న్యాయవాదుల కు రక్షణగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ , కార్యదర్శి కేమ రామదాసులు డిమాండ్ చేశారు. న్యాయవాదులు పెద్ద ఎత్తున దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉయ్యాల హనుమంతు గౌడ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లింగయ్య, సత్తయ్య శ్రవణ్ కుమార్ కోశాధికారి మామిడి వెంకట్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు పాల్వంచ జగ్గయ్య బర్ల డేవిడ్, నకరికంటే మొగులయ్య, యాదాసు యాదయ్య, బాలరాజు, దినేష్, స్వామి, రమేష్, రోసి,అజీజ్, తదితరులు పాల్గొన్నారు

# రైల్వేశాఖ కీలక నిర్ణయం..! కన్ఫర్మ్ టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే భారీ జరిమానా తప్పదు..!





అగ్రనేత న్యూస్ : దేశంలో అతిపెద్ద రవాణావ్యవస్థల్లో భారతీయ రైల్వే ఒకటి. దేశవ్యాప్తంగా నిత్యం లక్షలాది మందిని గమ్యస్థానాలకు చేరుస్తూ వస్తున్నది. తక్కువ ఖర్చుతో పాటు మెరుగైన భద్రతను దృష్టిలో పెట్టుకొని చాలామంది రైలులోనే ప్రయాణానికి మొగ్గుచూపుతుంటారు. రైలు ప్రయాణానికి ముందస్తుగా టికెట్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉంది. చాలామంది తమ ప్రయాణానికి నెల నుంచి రెండునెలల ముందుగానే టికెట్లను బుక్ చేసుకుంటుంటారు. అయితే, అత్యవసర సమయాల్లో ప్రయాణం కోసం తత్కాల్ టికెట్లను సైతం రైల్వే జారీ చేస్తూ వస్తుంది. కొన్ని సందర్భాల్లో పలువురు టికెట్లు దొరకని సందర్భాల్లో వెయిటింగ్ టికెట్‌తోనే స్లీపర్, ఏసీ క్లాస్‌లో ప్రయాణిస్తుంటారు. దీంతో ఆయా క్లాస్‌లో ప్రయాణించే వారికి ఇబ్బంది కలుగడంతో పాటు భద్రత విషయంలో రైల్వేశాఖకు ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి ఒక క్లాస్ టికెట్ కొనుగోలు చేసి మరో క్లాస్‌లో ప్రయాణించడం కూడా నేరమే. తాజాగా ఈ విషయంలో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. వెయిటింగ్ టికెట్‌తో స్లీపర్, ఏసీ క్లాస్‌లో ప్రయాణిస్తూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని రైల్వేశాఖ హెచ్చరించింది. టికెట్ కన్ఫర్మ్ కాకుండా ఏసీ, స్లీపర్ కోచ్‌లో ప్రయాణిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా రైల్వేశాఖ కఠిన నిబంధనలను తీసుకువచ్చింది. ఇకపై వెయిటింగ్ టికెట్‌తో ప్రయాణం స్లీపర్ కోచ్‌లో ప్రయాణం చూస్తూ దొరికితే రూ.250, ఏసీ కోచ్‌లో ప్రయాణం పట్టుబడితే రూ.440 జరిమానా విధించడంతో పాటు ఆ తర్వాత స్టేషన్ నుంచి అమలయ్యే ఛార్జీలను కలిపి వసూలు చేయనున్నారు. జరిమానా, ఛార్జీలు చెల్లించడంలో విఫలమైనా.. నిరాకరించినా రైల్వేచట్టంలోని సెక్షన్ 137 ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యల కోసం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కు బదిలీ చేసే అవకాశం ఉంటుంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co